ఆదిలాబాద్ వార్త

మంచిర్యాల, కొమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్
సోమవారం 8, సెప్టెంబర్ 2025

## మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన బిజెపి నాయకులు



కాగజ్‌నగర్, సెప్టెంబర్ 7, (ప్రభాత వార్త)

పట్టణంలోని రాజీవ్ గాంధీ చౌరస్తాలో బీజేపీ పట్టణ, మండల శాఖల ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ సీనియర్ నాయకులు డా. కొత్తపల్లి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు ధోని శ్రీశైలం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నిత్యావసర వస్తువులపై పన్ను రేట్లను 18, 12 నుండి 5, 0 వరకు తగ్గించి సామాన్యులపై భారం తగ్గించిన కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి వారు కృతజ్ఞతలు తెలిపారు. మోదీ సర్కారు అంత్యోదయ యోజన సిద్ధాంతానికి అనుగుణంగా పనిచేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు శివకుమార్, మండల అధ్యక్షుడు పుల్ల అశోక్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు వలపదాసు శ్రీదేవి, కిరణ్ బేబి, పట్టణ ప్రధాన కార్యదర్శి చేరాల శ్రీనివాస్, మనోహర్ గౌడ్, వలపదాసు రమేష్, చిపకుర్తి శ్రీనివాస్, అరుణ్ లోయ, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీల్లో ప్రబలుతున్న విషజ్వరాలు..






2 లో..

- సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి
- ఇటీవల తిర్యాణి మండలంలో ఇద్దరు చిన్నారులు మృతి
- గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించాలి

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 7, (ప్రభాత వార్త)

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఏజెన్సీ గ్రామాల్లో విష జ్వరాలు ప్రబలుతున్నాయి. ఏజెన్సీతో పాటు మైదాన ప్రాంతంలోనూ కూడా జ్వరాల తీవ్రత కనబడుతుంది. ముఖ్యంగా టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ జ్వరాలు ప్రబలుతున్నాయి. ఇటీవల తిర్యాణి మండలంలో ఇద్దరు చిన్నారులు మృత్యువాత పడటం జరిగింది. ఈ జ్వరాలపైన వైద్య సిబ్బంది ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## ప్రభుత్వ విధానాలతో పత్తి రైతులపై ప్రభావం

* సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు బండారి రవికుమార్




ఆసిఫాబాద్, సెప్టెంబర్ 7 (ప్రభాతవార్త):

కేంద్ర ప్రభుత్వ విధానాలతో దేశంలో పత్తి పంట కొనుగోలుపై రానున్న రోజుల్లో ప్రభావం పడనుందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బండారి రవికుమార్ ఆరోపించారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి కుశాన రాజన్న అధ్యక్షతన నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశానికి రాష్ట్ర కమిటీ సభ్యుడు భూపాల్, మంచిర్యాల ఆదిలాబాద్ జిల్లాల కార్యదర్శులు సంకె రవి, దర్శనాల మల్లేష్ లతో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి పంటపై ఉన్న 11 టారిఫ్‌ను సున్నాకు తేవడంతో దేశంలోని పత్తి రైతులు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. అమెరికా లాంటి దేశాల నుండి వచ్చే పదివేల కోట్ల పత్తి దేశానికి చేరే ప్రమాదం ఉందని, దీనితో దేశంలోని రైతుల పంట ధర తగ్గుతుందన్నారు. పెట్టుబడి దారి దేశాలకు సహకరించే విధంగా మోడీ వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. అమెరికాకు సహకరించే విధానంలో భాగంగా దేశంలోని రైతులను దెబ్బతీసే విధంగా నిర్ణయాలు తీసుకోవడం బాధాకరమన్నారు. కేంద్ర ప్రభుత్వ ఈ నిర్ణయంతో రైతులతో పాటు, జిన్నింగ్ మిల్లుల యజమానులు కూడా ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. ఈ విధానాన్ని వెంటనే రద్దు చేసి పాత విధానాన్ని అమలు చేయాలన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా దేశంలో యూరియా కొరత సృష్టిస్తున్నారని అన్నారు. రైతులకు యూరియా పంపిణీపై మిగతా 2లో..

## మెడికల్ క్యాంపులు నిర్వహించాలి

- టిఏజిఎస్ రాష్ట్ర కార్యదర్శి పూసం సచిన్, డిమాండ్

కాగజ్‌నగర్, రూరల్, సెప్టెంబర్ 07 (ప్రభాత వార్త)

తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం స్థానిక కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా హాజరైన టిఏజిఎస్ రాష్ట్ర కార్యదర్శి పూసం సచిన్ మాట్లాడుతూ అనేక ఆదివాసి గ్రామాలు జ్వరాలతో మంచాన పడ్డాయని, హాస్టల్స్ విద్యార్థులకి కూడ జ్వరాలు వస్తున్నాయని అన్నారు. ఇప్పటికే అనేక గ్రామాలలో జ్వరాల బారిన పడిన ప్రజలు, ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్ళలేక, ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్లు మందులు లేక ప్రాణాలు కోల్పోతున్నారని, ఇప్పటికే ఉమ్మడి జిల్లాలో పదుల సంఖ్యలో మరణించారని అన్నారు. హాస్టల్స్‌లో కూడా చాలామంది మిగతా 2లో..



# ప్రభుత్వ విధానాలతో పత్తి రైతులపై ప్రభావం

(మొదటిపేజీ తరువాయి)

నిర్దిష్ట విధానం లేకపోవడమే కొరతకు కారణమన్నారు. రైతులు యూరియాకు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నప్పటికీ బీజేపీ నేతలు మాట్లాడకపోవడం బాధాకరమన్నారు. రాష్ట్ర కమిటీ సభ్యుడు భూపాల్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న ఉద్యోగులు ఉపాధ్యాయులు పి.ఆర్.సి కోసం చేస్తున్న ఉద్యమానికి తాము మద్దతు పలకనున్నట్లు తెలిపారు. కార్మిక రంగంలో కోటి 20 లక్షల మంది పనిచేస్తున్నారని వారికి కనీస వేతనం వెంటనే 26,000 అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న ఉద్యోగులకు జీతాలు ఇచ్చే పరిస్థితి లేదని, అనేక శాఖల్లో నెలల తరబడి వేతనాలు పెండింగ్ లో ఉండడం దారుణం అన్నారు. నెల నెల వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. జిల్లా కార్యదర్శి కుశన రాజన్న మాట్లాడుతూ జిల్లాకు ప్రాణాధారమైన అడ ప్రాజెక్టు మరమ్మత్తులు లేకపోవడంతో 45000 ఎకరాలకు గాను 4000 ఎకరాలకు కూడా సాగునీరు అందించే పరిస్థితి లేదన్నారు. వెంటనే పూర్తిస్థాయి మరమ్మతులు చేసి రైతులకు నీరు అందించాలని కోరారు. జిల్లాల కోరిసిన భారీ వర్షాలకు వేల ఎకరాల్లో పంట నష్టపోయిందని, రైతులు ప్రభుత్వ సహాయం కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. రైతులు నష్టపోయిన పంటను వెంటనే సర్వే చేయించి పరిహారం చెల్లించాలని లేదంటే రైతుల తరపున పోరాడాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు దుర్గం దినకర్, కార్తీక్, రాజేందర్, ఆనంద్, టీకానంద్ పాల్గొన్నారు.

# మెడికల్ క్యాంపులు నిర్వహించాలి

(మొదటిపేజీ తరువాయి)

విద్యార్థిలు జ్వరాల బారిన పడ్డారని అన్నారు. జిల్లాలోని వైద్య సిబ్బంది, ఐటిడిఏ అధికారులు, గ్రామాలలో, హాస్టల్స్ లో మెడికల్ క్యాంపులు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఆదివాసీల ప్రాణాలు అంటే ఈ ప్రభుత్వాలకు చులకనగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసుల ప్రాణాలు కాపాడాలని కోరారు. జిల్లాలో ఖాళీగా ఉన్న వైద్యుల పోస్టులు, వైద్య తర సిబ్బంది పోస్టులను భర్తీ చేయాలని, జిల్లాలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని, పాము కాటు కి ముందును కూడా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అందుబాటులో ఉంచాలని, ఈ నెలలో పెంచికల్‌పేట మండల కేంద్రంలో పాము కాటుకి మందు అందుబాటులో లేకపోవడంతో ఆదివాసి విద్యార్థి మరణించారని ఆవేదన వ్యక్తం చేశారు. సంఘం ఆధ్వర్యంలో కూడా మెడికల్ క్యాంపులు నిర్వహిస్తామని, ఒక మెడికల్ క్యాంపులకు జిల్లాలోని మెడికల్ షాపుల యజమానులు, ఏజెన్సీలో యజమానులు, ప్రభుత్వ ప్రైవేటు డాక్టర్లు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారు రవి కుమార్,రా ష్ట్ర సహాయ కార్యదర్శి ఆత్రం తనుషా, ఆదిలాబాద్ జిల్లా నాయకులు కొట్నాక సక్కు, మాడవి నాగోరావు, నిర్మల్ జిల్లా కార్యదర్శి తొడసం శంభు, కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కార్యదర్శి నెర్పల్లి అశోక్, జిల్లా ఉపాధ్యక్షులు కోట శ్రీనివాస్, జిల్లా నాయకులు మాడవి గణపతి, గేడం టికానంద్ తదితరుల పాల్గొన్నారు.

## ఘనంగా మీడియా అకాడమీ చైర్మన్ జన్మదిన వేడుకలు

**ఆసిఫాబాద్ సెప్టెంబర్ 7 (ప్రభాతవార్త):**

తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు సంఘం (టీయూడబ్ల్యూజే ఐజేయూ) జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఆయన జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే ఐజేయూ జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్ , జిల్లా అక్రిడేషన్ కమిటీ మెంబర్ ప్రకాష్ గౌడ్, టీయూడబ్ల్యూజే జిల్లా కృష్ణంరాజు , జిల్లా సహాయ కార్యదర్శులు దేవునూరి రమేష్ , అబ్దుల్ హన్నన్ , సంఘం నాయకులు మేకల శ్రీనివాస్, సురేష్ చారి, రాధాకృష్ణ చారి తదితరులు పాల్గొన్నారు.



శ్రీనివాస్‌రెడ్డి జన్మదిన వేడుకలు

# ఏజెన్సీల్లో ప్రబలుతున్న విష జ్వరాలు..

(మొదటిపేజీ తరువాయి)

**టైఫాయిడ్ జ్వరం లక్షణాలు:** ఈ జ్వరం యొక్క సాధారణ లక్షణాలు అధిక జ్వరం, తలనొప్పి, బలహీనత, కడుపునొప్పి, మలబద్ధకం, మరియు గులాబీ రంగు చర్మ దద్దుర్లు వంటివి కనిపిస్తాయి. ఇది సాల్మో నెల్లా టైఫీ అనే బ్యాక్టీరియా వల్ల వస్తుంది. ఇది సోకిన వ్యక్తి మలంలో కలుషితమైన ఆహారాలు, పండ్లు కూరగాయలు తినడం వల్ల అపరిశుభ్రతమైన చేతులతో ఆహారం వండిన వ్యక్తి ద్వారా కూడా టైఫాయిడ్ సంక్రమించవచ్చు .దీని తీవ్రత ఎక్కువైతే ప్రాణాంతకం కూడా కావచ్చు.

**మలేరియా జ్వరం, లక్షణాలు:**

మలేరియా అనేది ఆడ అనాఫిలిస్ దోమ కాటు ద్వారా మనుషులకు సంక్రమించే ఒక పరాన్న జీవి వ్యాధి. ఇందులో చలితో కూడిన జ్వరం తీవ్రమైన తలనొప్పి మరియు అలసట, వాంతులు విరోచనాలు ఆకలి లేకపోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. కొన్నిసార్లు లక్షణాలు కనిపించడానికి కొన్ని వారాలు పట్టవచ్చును.

**నివారణ చర్యలు:** ఇది ఉష్ణ మండల ప్రాంతాలలో చాలా సాధారణం. దోమలు ఎక్కువగా ఉండే నిలకడమైన నీటిని తొలగించడం, దోమతెరలు వాడటం, మరియు వ్యక్తిగత రక్షణ చర్యలు తీసుకోవడం ద్వారా మలేరియాను నివారించవచ్చు.

**డెంగ్యూ జ్వరం యొక్క లక్షణాలు:** డెంగ్యూ జ్వరం డెంగ్యూ వైరస్ వల్ల దోమల వల్ల కలిగే వ్యాధి. లక్షణాలు సాధారణంగా సంక్రమణ తర్వాత మూడు నుండి 14 రోజుల తర్వాత ప్రారంభమవుతాయి. దీన్ని ఇంక్యూబి లేషన్ పీరియడ్ అంటారు. ఇందులో ఆకస్మిక జ్వరం 105 డిగ్రీలు వరకు ఉండవచ్చు. తీవ్రమైన తలనొప్పి, కళ్లు వెనక నొప్పి, కండరాల నొప్పి, అలసట, వికారం, వాంతులు అవుతాయి. చర్మంపై దుద్దుర్లు రావచ్చు.

**డెంగ్యూ జ్వరంలో ప్లేట్ లేట్ పాత్ర కీలకం:** డెంగ్యూ జ్వరం వచ్చినప్పుడు వైరస్ ఎముక మజ్జాతో పాటు, రక్త ప్రవాహంలోని ప్లేట్ లేట్ నాశనానికి కారణం అవుతుంది. ఈ పరిస్థితిని త్రోంబో సైటోపినియా అంటారు. రక్త పలికలు తగ్గడం వలన రక్తస్రావం ప్రమాదం పెరుగుతుంది. డెంగ్యూ సోకిన వ్యక్తిలో రోజుకు రెండుసార్లు రక్తపలికల వైద్యులు పరీక్షలు చేస్తూ ఉంటారు.

ఈ సీజనల్ వ్యాధులు చిన్న పిల్లలపై ఎక్కువ ప్రభావం చూపుతున్నాయి. గిరిజనులలో మూడో నమ్మకాలు విడనాడాలని ఆస్పత్రిని సందర్శించాలని గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించాలని, అలాగే జ్వరాలపై ప్రజల్లో చైతన్యం పరచవలసిన అవశ్యకత ఎంతైనా ఉంది.

# అడవి పంది మాంసాన్ని పట్టుకున్న ఫారెస్ట్ అధికారులు

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 07, (ప్రభాతవార్త):**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలం చర్లపల్లి గ్రామ శివారు అటవీ ప్రాంతంలోఅడవి పందిని వేటాడి చంపిన ఘటన చోటుచేసుకుంది. ఈ సందర్భంగా అటవీ అధికారులు మాట్లాడుతూ ముందస్తు సమాచారం మేరకు చర్లపల్లి లో తనిఖీలు చేపట్టగా అడవి పంది మాంసం కలిగివున్న హేమంత్, ప్రవీణ్, జి.కిరణ్, వి.కిరణ్ మరియు అరుణ్ లను పట్టుకున్నామని అన్నారు. దర్యాప్తు నిమిత్తం అడవి పంది మాంసాన్ని, నిందితులను రేంజ్ ఆఫీస్ కు తరలించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ గౌరీ శంకర్, ఎఫ్ఎస్ఓ శ్రీనివాస్, ఎఫ్ఎస్ఓ సువర్ణ, ఎఫ్బిఓ గోపికృష్ణ తదితరులు పాల్గొన్నారు.





షాప్‌ని ప్రారంభిస్తున్న మాజీ జెడ్పీ చైర్మెన్ కోనేరు కృష్ణ రావు

# షాప్‌ను ప్రారంభించిన కోనేరు కృష్ణారావు

**కాగజ్‌నగర్, సెప్టెంబర్ 07 (ప్రభాతవార్త)**

కాగజ్ నగర్ మార్కెట్ ఏరియాలోని ఆర్‌సి మొబైల్స్ షాప్ పక్క గల్లీలో అతీక్, నూతనంగా ఏర్పాటు చేసిన హాలీవుడ్ మేన్స్ వెర్ అండ్ కిడ్స్ వెర్ బట్టల షాప్ ప్రారంభోత్సవంలో మాజీ జెడ్పి ఛైర్మెన్ కోనేరు కృష్ణ రావు, ముఖ్యఅతిథిగా విచ్చేసి రెబ్బన కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా షాప్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన కోనేరు కృష్ణ రావును శాలువతో సత్కరించిన షాప్ యజమాని అతీక్ శాలువాతో సత్కరించారు నూతనంగా ఏర్పాటు చేసిన షాపులో అన్ని రకాల దుస్తులు లభిస్తాయని కాగజ్నగర్ పట్టణ పరిసర ప్రాంతాల ప్రజలు కొనుగోలు చేయాలని షాప్ యజమాని లతిక్ కోరారు. ఈ కార్యక్రమంలో కోనేరు ఫణి, మాజీ కౌన్సిలర్ వలి, బాబాయ్, కోనేరు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర స్థాయి గోవిజ్ఞాన పరీక్షలు

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 07, ప్రభాతవార్త**

గోవు పరిరక్షణే ధ్యేయంగా గోవు విజ్ఞాన పరీక్షలు త్వరలో నిర్వహిస్తున్నట్లు గోవు పరిరక్షణ సమితి జిల్లా కన్వీనర్ గోలి శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం బెల్లంపల్లి పట్టణంలోని ప్రెస్ క్లబ్‌లో గోవు పరిరక్షణ శాస్త్రీయ విజ్ఞానంకు సంబంధించిన పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా శాస్త్రీయ విజ్ఞానం రైతు యొక్క హలం ఆవు యొక్క ఫలం అనే విషయం పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు గోవు విజ్ఞాన పరీక్షలు నియోజకవర్గ స్థాయి, జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయిలో పాఠశాలల్లో విద్యార్థులకు ఈ విజ్ఞాన పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ పరీక్షల్లో 10 ఏండ్ల వయస్సు గల వారినుంచి 80 సంవత్సరాల వయస్సు గల వారు ఈ పరీక్షల్లో పాల్గొన వచ్చున్నారు. గోవిజ్ఞాన పరీక్షల్లో మొదటి బహుమతి లక్ష, రెండవ బహుమతి 50 వేల రూపాయలు, మూడవ బహుమతి 25 వేల రూపాయలు బహుమతులు ఇవ్వనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. విద్యార్థులు కానివారు క్యూఆర్ కోడ్ ద్వారా ఆన్‌లైన్‌లో పేర్లు నమోదు చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో సభ్యుడు బాధే రామస్వామి తదితరులు పాల్గొన్నారు. పూర్తి వివరాల కోసం సెల్ నెంబర్ 7569944145లో సంప్రదించాలని ఆయన కోరారు.



# అక్రమ మొరం తవ్వకాలను అరికట్టాలని గ్రామస్తుల ఆందోళన

* గ్రామ శివారులో మొరం తవ్వుతున్న జెసిబి ట్రాక్టర్లను గ్రామంలోకి తరలింపు * అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని ఆవేదన

**లక్ష్మణచాంద, సెప్టెంబర్ 07, ప్రభాతవార్త**

మండలంలోని పార్ పెల్లి గ్రామ శివారులో అక్రమ మొరం తవ్వకాలను అరికట్టాలని కోరుతూ పార్ పెల్లి గ్రామస్తులు ఆందోళనకు దిగారు. వివరాల్లోకి వెళితే మండలంలోని పార్ పెల్లి గ్రామ శివారులో భీమన్న గుట్ట గోసమోడి గుట్ట అని రెండు గుట్టల నుంచి అక్రమంగా గత ఐదు సంవత్సరాలు నుంచి స్వేచ్ఛగా ఎటువంటి అనుమతులు లేకుండా మొరం తరలిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. వీడిసి అభ్యంతరంతో శనివారం మండలంలోని పార్ పెల్లి గ్రామ శివారులో గోసమూడి గుట్టపైన జెసిబి సహాయంతో అక్రమంగా మొరం తరలిస్తున్నారని విషయం తెలుసుకున్న గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు అక్కడికి వెళ్లి తమ గ్రామంలో నుండి అక్రమంగా మొరం తరలించడం ఆపాలని కోరారు వారు వినకపోవడంతో అధికారులకు విన్నవించిన పట్టించుకోకపోవడంతో గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు అక్రమంగా మొరం తరలిస్తున్న జెసిబి ట్రాక్టర్లను గ్రామంలోకి తీసుకువచ్చారు మొరం తరలింపు నిలిపివేయాలని గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు ఆదివారం గ్రామానికి చెందిన యూత్ సభ్యులు గ్రామస్తులు భీమన్న గుట్ట గోసమడుగు గుట్ట వద్దకు వచ్చి ఆందోళన నిర్వహించారు. సరే కొద్ది సంవత్సరాల నుంచి అక్రమంగా తమ గ్రామం శివారులోని మొరంను తరలిస్తున్నారని వారు ఆరోపించారు.



### ఇప్పటికి 16 పశువులు మృతి..

అక్రమంగా గ్రామ శివారులోని గుట్ట ప్రాంతంలో మొరం తరలిస్తుండడంతో జెసిబి సహాయం చేత తీసిన గుంతలలో మేతకు వెళ్లిన పశువులు అందులో పడి బయటపడలేక ఇప్పటివరకు 16 పశువులు మృత్యు వాత పడ్డాయి అని గ్రామస్తులు తెలిపారు. అధికారులు పట్టించుకోవడం లేదు గ్రామ శివారులో గత కొద్ది సంవత్సరాల నుంచి జెసిబితో మొరం అక్రమంగా తరలిస్తున్నారని దీంతో గ్రామ పశువులకు మేత ఇబ్బందిగా మారిందని క్రమంగా మొరం తరలిస్తున్న వారి పైన చర్యలు చేపట్టాలని గత కొద్ది సంవత్సరాలుగా తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా కనీస చర్యలు చేపట్టడం లేదని గ్రామస్తులు తెలిపారు.




అక్రమంగా మొరం తరలిస్తున్నారని చూపిస్తున్న దృశ్యం



### అనేకసార్లు ఫిర్యాదులు చేశాం

**- భీమేష్ యూత్ సభ్యుడు**

పార్‌పెల్లి గ్రామంలో అక్రమంగా మొరం తరలించడంపై మేము అనేకసార్లు తహసీల్దార్ ఆఫీస్‌కు, మైనింగ్ అధికారులకు తెలియజేసిన స్పందించడం లేదు ఈ మొరం తోవ్వకాల కారణంగా మేతకు వెళ్ళిన పశువులు గుంతలో ఇరుక్కుని అనేక పశువులు చనిపోయినాయి. అయినా గాని నాయకులు స్పందించడం లేదు. కావున ఇటువంటి వ్యక్తులపై రెవెన్యూ అధికారులు, మైనింగ్ అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరుకుంటున్నాను.

## నేడు హలో మాల, చలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ కార్యక్రమం

**నస్పూర్, సెప్టెంబర్ 07, ప్రభాతవార్త**

జాతీయ మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ పిలుపు మేరకు జీవో నెంబర్ 99ని సవరణ చేసి, మాలలకు న్యాయం చేయాలని కోరుతూ నేడు తలపెట్టిన హలో మాల చలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జాతీయ మాల మహానాడు మంచిర్యాల నియోజకవర్గ ఇంచార్జి గరిశె రామస్వామి కోరారు. మాలల బతుకులు చింద్రం చేసిన జీవో నెంబర్ 99కు ఎమ్మెల్యేలు పూర్తి బాధ్యత వహించాలని, మంచిర్యాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడిలో నియోజకవర్గ మాల కుల బంధువులు అత్యధిక సంఖ్యలో పాల్గొని, జీవో నెంబర్ 99 సవరణ జరిగేలా ఒత్తిడి తేవాలని పేర్కొన్నారు.



నినాదాలు చేస్తున్న జాతీయ మాల మహానాడు శ్రేణులు

## మౌలిక వసతులు కల్పించాలి

**- టీబీజీకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి**

**నస్పూర్, సెప్టెంబర్ 07, ప్రభాతవార్త**

రామకృష్ణాపూర్ సింగరేణి ఏరియా ఆసుపత్రిలో కనీస మౌలిక వసతులు కల్పించడంలో యాజమాన్యం పూర్తిగా విఫలమయ్యిందని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఏరియా ఆసుపత్రిలో చికిత్స కొరకు వచ్చే రోగులు ఓపి రిజిస్ట్రేషన్ విభాగం ముందు కనీసం షెడ్డు లేకపోవడంతో క్యూ లైన్‌లో నిలబడి కొత్త రోగాల బారిన పడాల్సిన పరిస్థితి నెలకొందని, సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు మోలిక వసతుల కల్పనకు యాజమాన్యం కోట్లాది రూపాయలు ఖర్చు పెడుతున్నామని పలు సందర్భాల్లో చెబుతున్నప్పటికీ ఆచరణలో మాత్రం కనబడటం లేదని అన్నారు. యాజమాన్యం తక్షణమే స్పందించి రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రి ఓపి ఆఫీస్ ముందు షెడ్డు ఏర్పాటు చేయడంతో పాటు కుర్చీలు, ఫ్యాన్లు ఏర్పాటు చేయాలని, మంచి నీటి వసతి కల్పించాలని, లేనియెడల ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని అన్నారు.



ఓపి రిజిస్ట్రేషన్ కొరకు ఎండలో నిలబడ్డ రోగులు

## నిహారిక జ్ఞాపకార్థంగా అనాథ బాలికకు సైకిల్ బహూకరణ

**కాగజ్‌నగర్ రూరల్, సెప్టెంబర్ 07 (ప్రభాత వార్త)**

గోదావరిఖని వాస్తవ్యులు కుడుదుల రాజన్ బాబు, స్వరూప దంపతుల కూతురు నిహారిక ఇంజనీరింగ్ పూర్తిచేసుకొని మంచి స్థాయిలో ఉన్న సమయంలో హఠాత్తుగా మృతి చెందడం కుటుంబ సభ్యులను తీవ్రంగా కలిచివేసింది. నిహారిక చదువు, కృషి, కలలు వృథా కాకూడదని భావించిన కుటుంబ సభ్యులు, ఆమె జ్ఞాపకాలను నిలుపుతూ మరొకరి జీవితంలో వెలుగుని నింపాలనే ఆకాంక్షతో ముందుకొచ్చారు. ఈ క్రమంలో నిహారిక జ్ఞాపకార్థంగా, కాగజ్‌నగర్ మండలం భట్టుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని భామంచెను గ్రామానికి చెందిన పదో తరగతి చదువుతున్న నిరుపేద తల్లిదండ్రులు లేని అనాథ బాలిక మయూరికి సైకిల్ బహూకరించారు. ఈ కార్యక్రమం అంగవైకల్యం ఉన్నప్పటికీ ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్విరామంగా కొనసాగిస్తూ ఆదర్శంగా నిలుస్తున్న ఆరేగూడ పిహెచ్‌ఎస్ ప్రధానోపాధ్యాయులు లక్ష్మీ నారాయణ గారి ప్రోత్సాహంతో జరిగింది. విద్యార్థుల పట్ల ఆయన చూపుతున్న అభిరుచి, సహకారంతో ఈ మంచి కార్యం ఫలస్రూతిగా మారింది. ఈ సందర్భంగా పాల్గొన్న గ్రామస్థులు మాట్లాడుతూ – నిహారిక జ్ఞాపకార్థంగా జరుగుతున్న ఈ సేవా కార్యక్రమం సమాజానికి ప్రేరణ. అలాగే లక్ష్మీ నారాయణ గారు తన శారీరక పరిమితులను అధిగమించి చేస్తున్న సేవలు అభినందనీయం" అని ప్రశంసించారు. కార్యక్రమంలో చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకుడు వంగరి ప్రవీణ్, మాజీ వార్డు మెంబర్ అయిల్లా శంకర్, శెట్టి వెంకటేష్, మారుశెట్టి రాజేశ్, పిప్పిరి రాధాకృష్ణ, మారుబోయిన, డేవిడ్, గ్రామస్థులు పాల్గొన్నారు.




## ఉచిత సామూహిక వివాహాల పోస్టర్ విడుదల

**వేమనపల్లి, సెప్టెంబర్7 (ప్రభాతవార్త)**

బెల్లంపల్లి నియోజకవర్గంలో ఉన్న అన్ని గ్రామాల నిరుపేద యువతి, యువకులకు ఉచిత సామూహిక వివాహాలు తిలక్ వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు సభ్యులు గెల్లి జయరాం తెలిపారు. ఆదివారం రోజు వేమనపల్లి మండలం నీల్వాయిలో మాజీ జెడ్పిటిసి ఆర్.సంతోష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ సాబీర్ అలీ, రంగా రామయ్య, బోగే శ్రీనివాస్, నాగుల లింగయ్య, ఏనుగు నరేష్‌లతో కలిసి పోస్టర్ విడుదల చేశారు. వారు మాట్లాడుతూ అక్టోబర్ 1లోగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, వారికి అక్టోబర్ 26 రోజున బెల్లంపల్లి బుద్ధా గెస్ట్ హౌస్ రోడ్డు శివాలయంలో వివాహ మహోత్సవం కలదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముల్కల్ల సత్యనారాయణ, మాజీ ఎంపీపీ ఆకుల లింగాగౌడ్, మాజీ వైస్ ఎంపీపీ ఒడిల రాజన్న, ఆత్రం గణపతి, జహీద్‌అలీ, అదే శంకర్, గాలి మధు, తోకల రాంచందర్, కుబిడే కిష్టయ్య, కామెర గణేష్ నాయకులు పాల్గొన్నారు.

